# వామీలు [వామన కవితలు]

--బత్తుల వామీ అప్పారావు






**రచయిత చిరునామా:**

బత్తుల వీ వీ అప్పారావు,

జీ2, మణిమాల ఎస్టేట్, 151 మోతి నగర్

లీలా ఆసుపత్రి ఎదురుగా,

ఎర్రగడ్డ, బోరబండ రోడ్

హైదరాబాద్ 500 018

చరవాణి 09885008937,

భూ(నేల)వాణి 040-40209378, 23833798

bathulaVAAMIapparao@gmail.com,
bathulaVAAMEEapparao@gmail.com

**సంపాదకులు: శ్రీ ఎం.కె. సుగం బాబు (రెక్కల రూప శిల్పి)**

**ప్రచురణ తేదీ: 23 మార్చి, 2013 (భగత్ సింగ్ వర్ధంతి)**

**ప్రచురణ కర్తలు – సాహితీ మిత్రులు, మచిలీపట్టణం**

20/151-1 MONICA RESIDENCY,
KOBBARITHOTA, CHILAKALAPUDI,
MACHILIPATNAM-521002
**raavirangarao@gmail.com, raavirangarao@rediffmail.com**

**వెల ₹ 50 / $1**

ముఖచిత్రం — గురజాడ, లైన్ డ్రాయింగ్—AVM (శ్రీ ఏవీఎం), 9849442868, usalapati@yahoo.com

గ్రాఫిక్స్ & సాంకేతిక సహకారం — శ్రీ మల్లవోలు ప్రకాష్ , 08892342388, 4susha@gmail.com

అంకితం — శ్రీ పెద్ది సాంబశివరావు గారికి , 09441065414, peddissr@yahoo.com

**ప్రతులు — అనంతం**

**ప్రతులకు -** For Online Purchases and eBook:

www.kinige.com

# వామీలు @555

1) అక్షరమాల--పదం ముందు `అ' పెడితే అర్థం తారుమారు, `అ'తోనే మొదలు మన `అ'క్షరమాల (ఉదా: ధర్మం--అధర్మం)

2) అందంపై కన్నుకొందరిది. అందలంపై కన్ను కొందరిది

3) అందరికి రెండు కళ్ళు , కొందరికి రెండు ఇళ్లు

4) అందరూ కలిసి బతకటం అదృష్టం , కొందరే బలిసి బతకటం అరిష్టం

5) అందరూ రాతల కవులే , వీరేశలింగం చేతల కవి

6) అందితే కాలు , అందకపోతే మోకాలు , వళ్లు వంగనప్పుడు

7) అగ్గి వాహనం మేక , అగ్గి తో అది బుగ్గి

8) అడవి దొంగలు అడవుల్లో వుంటారు , భూమి దొంగలు అంతటా వుంటారు

9) అడవి మనకి బడి , అడవి మనకి అమ్మ ఒడి.

10) అడవుల్ని పెంచు , అడవుల్ని ప్రేమించు , కరువుని కాల్చుకొని తిను

11) అడ్డు గోడలు మనుషులకి అడ్డు , నిలువు గోడలు వెలుగులకి అడ్డు

12) అడ్డాల నాడు బిడ్డలు , గెడ్డాల నాడు లాడెన్లు

13) అతడు నీతి గల నాయకుడు , కబ్జా చేసిన భూమి వదులుకున్నాడు

14) అతను మెడకేస్తే ఆమె కాలికి వేసింది , ఇద్దరినీ చుట్టుకున్నారు బిడ్డలు

15) అతిథులది తిష్ఠ , దేవతలది ప్రతిష్ఠ

16) అతివలు కళ కళ , వేధింపులకు విలవిల

17) అత్త ఆంధ్రా బ్యాంకు , భార్య ఏటీఎం కార్డ్

18) అత్త సుత్తి , కోడలు కత్తి , ఇల్లు యుద్ధ భూమి

19) అత్త హైకమాండ్ , కోడలు లోకమాండ్ , మధ్యలో మగవాడు

20) అధికారంలో వున్నా , ప్రతీకారంలో వున్నా రాజకీయం భలే లాభం

21) అనాయాస మరణం అద్వితీయ భరణం

22) అన్నం తినే వాళ్లకి చెప్పొచ్చు , పిజ్జా , బర్గర్లు తినే వాళ్లకు ఏం చెప్పగలం?

23) అన్నం తినే వాళ్లకు జైలు , గడ్డి తినేవాళ్ళకు బెయిలు

24) అన్నం పెట్టేది తక్కువ , గడ్డి తినేది ఎక్కువ--వార్డెన్లు

25) అన్ని వైద్య విధానాలకి లైఫ్ వచ్చింది , రోగాలా? మజాకా?

26) అపర కుబేరుల్లో ఎందరో భారతీయులు , మన పేదలకు ఎంత శుభ వార్త!

27) అప్పటి లోదుస్తులే నేటి పైదుస్తులు , రేపు నో(no) దుస్తులు?

28) అప్పు ఇచ్చినవాడు అడ్డ గాడిద ఎక్కుతాడు , అప్పు తీసుకున్నవాడు తెల్ల గుర్రం ఎక్కుతాడు

29) అప్పు తీసుకున్నవాడు దేవుడు. ఎప్పటికీ కనిపించడు

30) అప్పు తోనే ఐశ్వర్యం కొందరికి

31) అప్పుడు పతివ్రతలు అయిదుగురే , ఇప్పుడే నయం

32) అప్పుడు పోరాటాలకు నెలవు , ఇప్పుడు పోరాటాలకు సెలవ్ - కామ్రేడ్లు

33) అప్పుడు బయటి దొంగలు , ఇప్పుడు ఇంటి దొంగలు – ఇండియాకి...

34) అబద్ధాన్ని కనిపెట్టిన ఘనుడెవ్వడో? అది ఇంకా అందలం దిగలేదు

35) అబద్ధాలు మెప్పిస్తాయి , నిజాలు నొప్పిస్తాయి

36) అబ్బ అధికారంలో ఉంటే వళ్లు , ఇల్లు స్విస్ బ్యాంకే

37) అభ్యర్థులు నిలబడతారు , వోటర్లు కూలబడతారు

38) అమాయకులు అడతారు , అమాత్యులు ఆడిస్తారు

39) అమృతం ఒకటే బ్రాండ్ , మందు ఎన్నో బ్రాండ్లు

40) అమెరికన్ గాడికి పిల్లలు అంటే ప్రాణం , యుద్ధం చేసి గిఫ్టులు ఇస్తాడు

41) అమెరికన్లు ఆడరు , ఆడిస్తారు , ఎవరినయినా , దేనినయినా

42) అమెరికాది , వెంకన్నది ఒకే తీరు. అప్పులతో ఐశ్వర్యం

43) అమ్మ కడుపులో ఉమ్మ నీరు , బిడ్డకి నేర్పుతుంది బతుకు ఈత

44) అమ్మ పాలు తాగితే అమ్మా అంటారు , డబ్బా పాలు తాగితే డాడీ అంటారు

45) అమ్మాయికి సిగ్గు సింగారం , అల్లుడికి అలక అలంకారం

46) అమ్మో సూర్యుడు ఉదయించేస్తున్నాడు. మన దుకాణం పడమరకు మార్చేద్దాం-చీకటి వ్యాపారి మనోగతం

47) అరటి రైతు-- చివరికి మిగిలేది బొంద/బోదె

48) అర్ధరాత్రి స్వాతంత్ర్యం వచ్చింది-- తాగుబోతులకు , తిరుగుబోతులకు

49) అర్ధం లేని దానికి , అంతరార్థం ఎక్కువ

50) అర్ధాకలి కన్న క్వార్టర్ ఆకలి మిన్న

51) అల ఇలకు అతిధి , దాని బతుకు అల్పం

52) అల నా ఆదర్శం కాదు , పడితే లేచేది మరో అల

53) అలల్నీ చూడు , లోతుల్నీ చూడు , సముద్రం సంగతి అంతా తెలుస్తుంది

54) అలుపు ఒకరిది , బలుపు ఒకరిది

55) అల్లుడు మామకు సపోర్ట్ , చివరకు వెన్ను పోటు

56) అవ్వ , గువ్వ ఒకటే , ఎప్పుడైనా యెగిరి పోవచ్చు

57) అసలు కథ అల్పానందం. పిట్ట కథలు పరమానందం

58) అసలే కొండ దేవుడు , అందునా ఏడు కొండలు , వైభవమే వైభవం

59) అసెంబ్లీ లోనూ ఛీర్-గర్ల్స్ వుంటే , ఆ సరదాయే వేరు

60) ఆ మోడల్లో దేవతని చూసాను. ఆమె ధరించింది దేవతావస్త్రాలు

61) ఆంథ్రాక్స్ అంటే భయం అమెరికాకి , మనకెందుకు ? అది మనకి పాత/ఓల్డ్ ఫ్రెండ్

62) ఆంధ్ర ఎక్స్-పోర్ట్ మార్కెట్. అమ్మకానికి ఎందరో తెలుగు చెల్లెళ్ళు

63) ఆకాశ వాణి--కార్యక్రమంలో ఇప్పుడొక దేశభక్తి గీతం వింటారు , ముందుగా ఒక వ్యాపార ప్రకటన

64) ఆకాశం అందరిది. భూమి కొందరిది.

65) ఆకాశం నిండా నీళ్ళ గనులు , నేల తడిస్తే పంటలే పంటలు

66) ఆకాశంలో పిట్ట, రెక్కలే వీసా

67) ఆకాశంలో సగం , ఇంటిలో శూన్యం—స్త్రీ

68) ఆకు సున్నం (వక్క) తో నోరు పంట , అన్నం సున్నంతో కడుపు మంట.

69) ఆచారాలు కాదు , అత్యాచారాలు మన సంస్కృతి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1694**

* * *